
జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
23-03-2025



# తీగ లాగితే.. డొంక కదిలింది!


## తీగ లాగితే డొంక కదులుతున్న సర్వే నెంబర్ 913, 963 వక్ఫ్ ల్యాండ్ సీరియల్ స్టోరీ..

- 2023లో 14 మందికి 963 వక్ఫ్ భూమిలో 0-15 గుంటల లీజు తదుపరి రద్దు.. అయినా మొత్తం వక్ఫ్ భూమి కబ్జా?
- మరొకరేమో సర్వే నెంబర్ 963లో 11 సంవత్సరాల క్రితం 1556 చదరపు గజాలకు ఇంటి నెంబర్‌పై బీబీనగర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ డాక్యుమెంట్
- రిజిస్ట్రేషన్ చేయాలంటూ భువనగిరి సబ్ రిజిస్టర్‌పై ఒత్తిడి?
- 2018లో వక్ఫ్ సర్వే నెంబర్ 963లోని తన భూమిలో ట్రేస్ పాస్ అయ్యారంటూ సయ్యద్ ఫిరోజ్, షేక్ అప్సర్ల పై క్రిమినల్ కేసు నమోదు
- టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు వారిపై క్రిమినల్ కేసు నెం.సిసి 779/ 2018లో నమోదు.. తేది 28-05-2024న కొట్టివేసిన కోర్టు..
- మరి 15 గుంటల వక్ఫ్ భూమి లీజ్ డీడ్ దారుల వద్ద అసలు లీజ్ డీడ్ ఉందా? రద్దయిందా?
- సర్వేనెంబర్ 963 వక్ఫ్ బోర్డు స్థలంపై 1556 చ.గ. భూమి రేగుల రైస్ కోసం రు 1000 ఎల్ఆర్ఎస్ ఫీజు అప్లై.. రిజెక్ట్?
- డాక్యుమెంట్ రైటర్ వక్ఫ్ స్థలంపై సబ్ రిజిస్టర్‌ను తప్పుదోవ పట్టించే రెండు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్..
- ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- రంగ ప్రవేశం చేసిన అధికార పక్షం నాయకులు, తెలంగాణ వక్ఫ్ బోర్డు నుంచి ఎన్ఓసి తెచ్చుకోమని తేల్చిచెప్పిన భువనగిరి సబ్ రిజిస్టర్.
- చేతులు మారుతున్న కోట్ల రూపాయలు.. పట్టించుకోని రెవెన్యూ యంత్రాగం.. వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈఓ
- ప్యూరిఫికేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డుల కోసం తయారు చేసిన నిషేధిత భూముల జాబితాలను సబ్ రిజిస్ట్రార్లకు పంపని కలెక్టర్లు.
- అడ్డగోలుగా ఇంటి నెంబర్ ఇస్తున్న మున్సిపల్ అధికారులు



వక్ఫ్ బోర్డు సర్వే నెంబర్ 963ను సూచిస్తున్న నక్షా..



తెలంగాణ వక్ఫ్ బోర్డు గెజిట్ లో సూచిస్తున్న 913,963 సర్వే నెంబర్లు..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కల్గి ఉన్న ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు భూములు, ఎండోమెంట్ భూములతో పాటు శికం, సీలింగ్ అసైన్మెంట్ పట్టా భూములు కబ్జా చేసేందుకు యత్నించిన వారిపై ఉక్కుపాదం మోపి చర్యలు తీసుకోవాలని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.. అయినప్పటికీ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విలువైన వక్ఫ్ భూములతో పాటు శికం అసైన్డ్ భూములు అన్యక్రాంతమవుతున్నాయని గతంలో మున్సిపల్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు మొర పెట్టుకున్న చర్యలు చేపట్టే అధికారులు లేకపోవడంతో, సర్వేనెంబర్ 913, 963తో పాటు 1071లో కలిగి ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే వక్ఫ్ భూములు అన్యాక్రాంతమౌతున్నాయి. ఈ భూములను కాపాడాల్సిన తెలంగాణ వక్ఫ్ బోర్డ్ ఆడిటర్ ఇన్‌స్పెక్టర్ చుట్టపు చూపులా వచ్చి అక్రమార్కుల నుండి ముడుపులను దండుకొని వెళ్లిపోవటమే తప్ప రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారంతీసుకొని కబ్జాలను తొలగించే ప్రయత్నం చేయలేకపోవడం గమర్హనం.. పోయిన మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి వక్ఫ్ భూమిలో వెలుస్తుతున్న అక్రమణలను తొలగించేందుకు తమ సిబ్బంది, జేసీబీ వాహనం తో సంఘటన స్థలానికి వెళ్లినప్పటికీ వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ సహకరించకపోవడంతో ఆ రోజు వెను తిరగాల్సివచ్చింది. ఈ నేపథ్యంలో 2013, 2014 సంవత్సరాలలో తాను భువనగిరి మీనానగర్ లో మూతపడ్డ భారత్ థియేటర్ ఎదురుగా ధరణిలో, వక్ఫ్ బోర్డు జారీచేసిన గెజిట్ లో పేర్కొన్న సర్వే నెంబర్ 963 వక్ఫ్ బోర్డు భూమిగా సూచించబడింది. ఇందులో 1556 చదరపు గజాల భూమిని గత 11 సంవత్సరాల క్రితం బీబీనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 2 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా అందులో మున్సిపాలిటీ వారు ఓపెన్ వేకెట్ ల్యాండ్ చూపించకుండా రెండు ఇంటి నెంబర్లను కూడా కేటాయించారు. ఇదే అదునుగా భువనగిరి చెందిన ఒక డాక్యుమెంట్ రైటర్ రెండు డాక్యుమెంట్లలలో వక్ఫ్ బోర్డ్ సర్వేనెంబర్ సూచించకుండా రిజిస్ట్రేషన్ చేయించారన్న విషయాన్ని తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఆంబోతుల కిరణ్ కుమార్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు బాబ్లు, షేక్ నాజర్, బాషా, మహమ్మద్ ముతహర్ హుస్సేన్, ఇస్మాయిల్, అంజత్‌లు, భువనగిరి సబ్ రిజిస్టర్ తో కలిసి వినతి వినతి పత్రాన్ని ఇవ్వడమే గాక, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అంతేగాక డాక్యుమెంట్లను క్యాన్సల్ చేయాలని సబ్ రిజిస్టర్‌ను కోరారు. మళ్లీ మరుసటి రోజు మరికొన్ని డాక్యుమెంట్లు చేయాలని కొందరు అధికార పార్టీ నాయకులు భువనగిరి సబ్ రిజిస్టర్‌ను ఒత్తిడి చేయడంతో ఆ నోట ఈ నోట సర్వే నెంబర్ 963లో కలిగి ఉన్న వక్ఫ్ భూములు రచ్చ రచ్చగా మారాయి. ఇది ఇలా ఉండగా జిల్లా కేంద్రంలోని మూతబడ్డ భారత్ థియేటర్, అ ముందున్న వక్ఫ్ ల్యాండ్ సర్వే నెంబర్ 913, 963లలో 3- 36 భూములు కలిగి ఉన్నాయి. అందులో సర్వేనెంబర్ 963లో మింజుంల 1-18 గుంటల వక్ఫ్ ఖాళీ భూముల్ని లీజ్‌కు ఇవ్వాలని మీనానగర్ (చండేవాల)బస్తీ కి చెందిన మాజీ కౌన్సిలర్‌తో పాటు మొత్తం 14 మంది తాము పేదవారమని ఇండ్ల నిర్మాణాల కోసం తెలంగాణ వక్ఫ్ బోర్డు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. వారి దరఖాస్తులు పరిశీలించిన వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ 963 సర్వే నెంబర్లు కలిగి ఉన్న మించుముల ఎకరం 18 గుంటల భూమి నుండి 15 గంటల భూమిలో గృహ నిర్మాణాలు చేసుకోవచ్చునని ప్రతి ఒక్కరూ పదివేల రూపాయాల రెంట్‌ను చెల్లించాలని కోరడంతో సదర్ వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ వారి నుండి రూ.10,000 వేలు తీసుకొన్నట్లు మెమో నెంబర్.18/ఆర్ ఆర్/ వైఏడి/2023, తేదీ 12- 02 - 2023 తేదీ.3/10/2023 న ఉత్తర్వు లు జారీ చేసినట్లే జారీచేసి, అట్టి ఉత్తర్వులను తెలంగాణ వక్ఫ్ బోర్డు సిఇఓ ఉపసంహరించుకున్నట్లు ఆదేశాలు జారీ చేసి విస్మయపరిచారు. అయితే 70 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ కార్యాలయం నిర్మాణం కోసం కొందరు మేధావులు పార్టీ అగ్ర నాయకత్వానికి సలహాలు ఇచ్చినప్పటికీ, వారు ముందుకు రాకపోవడంతో ఆ వార్డుకు చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు మొత్తాన్ని మొత్తం ఎకరం పద్దెనిమిది గుంటల భూమిలో రాత్రికి రాత్రే గోడల నిర్మాణాలు చేపట్టడంతో పట్టణ ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు. అప్పటి పట్టణ మున్సిపల్ చైర్మన్ కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో 963 సర్వే నెంబర్‌లో కలిగి వున్న భూమి వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ చేతి చాలవతో మాయమైపోతున్నదని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. ఏదిఏమైనా మాయమైపోతున్న కోట్లాది రూపాయల విలువచేసే వక్ఫ్ బోర్డు భూములను నీతి నిజాయితీకి మరో పేరుగా పేరు ప్రఖ్యాతులు పొందుతున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా కేంద్రంలోని ప్రైమ్ స్థలాలను సర్వేనెంబర్ 778, 913, 963, 1071లతో పాటు ఏపీ హౌసింగ్ బోర్డ్ కాలనీకి తగిలి ఉన్న వక్ఫ్ భూములను సర్వే చేయించి రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అంతేగాక 2013 - 2014లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెవిన్యూ రికార్డుల ప్యూరి ఫికేషన్ సందర్భంగా సిద్ధం చేసిన నిషేధిత భూముల జాబితాలను ఆయా సబ్ రిజిస్టార్ లకు పంపి రికార్డులను అప్ డేట్ చేసినట్లయితే దొంగ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఆపడమే గాక ప్రభుత్వానికి ఎల్ఆర్ఎస్ రూపం లో కోట్లాది రూపాయలు వసూలు అయ్యే అవకాశం ఉంది. అంతేగాక ఎటువంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులు, లింకు డాక్యుమెంట్లు లేకున్నప్పటికీ నిషేధిత భూముల జాబితాలను పరిశీలించకుండా ఇష్టానుసారంగా మున్సిపల్ అధికారులు కేవలం టాక్స్ వసూళ్ల పేరిట ఇంటి నెంబర్ ఇవ్వడంతో వారికి చిరాస్తి హక్కులను మున్సిపల్ అధికారులు కల్పిస్తు న్నారని విమర్శలు వెల్లు విరుస్తున్నాయి.. ఇప్పటికైనా మున్సిపల్ కమిష నర్, మున్సిపల్ రెవిన్యూ అధికారులు, మున్సిపల్ ఆర్ఐలు, చిరాస్తి దస్తావేజులను క్షుణ్ణంగా పరిశీలించి ఇంటి నెంబర్లు ఇవ్వడంలో జాగ్రత లు పాటించాలని, లేకపోతే ఇంటి నెంబర్లు కేవలం టాక్స్ వసూళ్ల కోసమే అని సూచిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### భువనగిరి సబ్ రిజిస్టర్ దోసపాటి శ్రీవాణి వివరణ



పై విషయంపై టైమ్స్ ఆఫ్ వార్త భువనగిరి సబ్ రిజిస్టర్‌తో వివరణ కోరగా రిజిస్ట్రేషన్ కోసం వచ్చే దస్తావేజులను స్థిరాస్తి నిర్ధారణ తర్వాతనే రిజిస్ట్రేషన్లు చేయబడతాయని భువనగిరి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రేషన్ శ్రీమతి దోసపాటి శ్రీవాణి వివరించారు. హెచ్ఎండిఏ, డిటిసిపి అనుమతులు ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు అనుమతి పొద్దున లేఔట్ ప్రతిని తీసుకు రావాలని కోరారు. అనుమతులేని లేఔట్లలోనీ ప్లాట్లు ప్రభుత్వ ఉత్తర్వులు 28 లో పేర్కొన్న ప్రకారం ఎల్ఆ ర్ఎస్ ప్రక్రియ పూర్తి అయితేనే డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేపడతాయని ఆమె వివరించారు. ఎండోమెంట్, వక్ఫ్ బోర్డు, శిఖం, బంజరాయి, పోరంబోక్కు, గ్రామకంతం,నాలాలపై వేలసిన ప్లాట్లను గుర్తించిన అనంతరమే ప్లాట్ల డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయపడతాయని ఆమె హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908, ఇతర రెవిన్యూ చట్టాలతో పాటు, జిల్లా రెవెన్యూ అధికారులు అందజేసిన నిషేధిత భూముల జాబితాలను పరిశీలించిన వెంటనే తదుపరిచర్యలు చేపడతామని, అనుమానాలు ఉంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని భువనగిరి సబ్ రిజిస్టర్ టైమ్స్ ఆఫ్ వార్తతో తెలిపారు. అనుమానాస్పద లింకు డాక్యుమెంట్ల పరిశీలన కోసం జిల్లా రిజిస్టార్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు పంపడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు.


వక్ఫ్ బోర్డు సర్వేనెంబర్ 963లో జరిగిన రెండు అక్రమ రిజిస్ట్రేషన్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు, మాజీ భువనగిరి మున్సిపల్ చైర్మన్..